01ATP09F_01ATP09F.qxd 09-03-2026 PM 11:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 10 మార్చి 2026 పేజీలు : 04

రారండోయ్.. భక్తులరా..

- నేడు ఖాద్రీశుని బ్రహ్మరథోత్సవం
- ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు
- సేవకు సిద్ధమైన దాతలు

నేడు రథోత్సవానికి సిద్ధమైన శ్రీవారి బ్రహ్మరథం

తెడ్లకు పూజలు చేస్తున్న కరణం కుటుంబ సభ్యులు

అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 9 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మరథోత్సవానికి సర్వం సిద్ధమైంది. మంగళవారం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గున బహుళ సప్తమి ఉదయం 8:20 నుంచి 8:45 నిమిషాలలోపు శుభ మేశ లగ్నంలో బ్రహ్మ రథోత్సవం ప్రారంభించేందుకు ఆలయ అర్చక పండితులు శుభ ముహూర్తం నిర్ణయించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్సవం. తేరుపై కాటమరాయుడు వైభవాన్ని కన్నులారా చూసేందుకు భక్తులు లక్షలాదిగా ఇప్పటికే కదిరికి చేరుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణంతోపాటు తిరువీధుల్లోని భవనాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి. ఆలయ ప్రాంగణంలో కాలు మోపేందుకు చోటు లేదు. బ్రహ్మదేవుడే రథసారధి. బ్రహ్మోత్సవాల్లో నరసింహుడు తిరువీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించడానికి దేవతలు తమతమ వాహనాలను పంపుతారని భక్తుల నమ్మకం. శ్రీవారి రథోత్సవం నాడు సాక్షాత్తు బ్రహ్మదేవుడు రథాన్ని నడిపి స్వామివారు విహరించడానికి సహకరిస్తారని, అందుకే బ్రహ్మ రథోత్సవం అంటారని ఆలయ అర్చకులు తెలిపారు.

దేశంలోనే 3వ పెద్ద తేరు

తమిళనాడు అండల్ అమ్మవారి శ్రీవల్లి పుత్తూరు రథం, తంజావూరు జిల్లాలోని తిరువర్ రథం తర్వాత దేశంలో అతి పెద్ద రథంగా కదిరి తేరు ప్రసిద్ధి చెందింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద బ్రహ్మరథం ఇదే ఈ రథం సుమారు 540 టన్నుల బరువు, 37.5 అడుగుల ఎత్తు ఉంటుందని రథంలోని పీఠం వెడల్పు 16 అడుగులు, 125 ఏళ్ల క్రితం తయారు చేసిన రథచక్రాలు ఒక అడుగు, ఒక అంగుళం వెడల్పుతోపాటు 8 అడుగులు డయామీటర్‌తో ఉన్నాయి. రథంపై సుమారు 256 శిల్ప కళాకృతులను టేకుతో అందంగా చెక్కారు. వివిధ భంగిమల్లో చెక్కిన అప్పటి శిల్ప కళ నైపుణ్యానికి నిదర్శనం. రథ చక్రాలకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేశారు. దాదాపు 3 నుంచి 4 లక్షలకుపైగా భక్తులు బ్రహ్మ రథోత్సవంలో పాల్గొంటారని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నారు. భక్తుల కోసం అడుగడుగునా అన్నదాన కార్యక్రమాల ఏర్పాటుకు దాతలు ముందుకొచ్చారు.

తేరు మొద్దులకు పూజలు : ఖాద్రీషుని బ్రహ్మరథోత్సవంలో తేరు గమనాన్ని నియంత్రించడానికి వాడే సన్న మొద్దులకు సోమవారం పూజలు నిర్వహించారు. ఆనవాయితీగా కుటాగుల వారసులైన రాయాసం హరి ప్రసాద్ ఇంటి వద్ద అర్చకులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కరణం కుటుంబ సభ్యులైన సునీల్ శర్మ, గుండ్లూరు ప్రసాద్, దేశాయి ప్రసాద్, నీరుగుట్ల నరేష్, చిన్నప్ప, గంగాధర, కుల పెద్దలు వనం చిన్నోడు, గంగాద్రి, రమేష్, పల్లోల్ల గంగన్న, కుళ్లాయప్ప, వడ్డోల్ల శంకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

800 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు : నేడు నిర్వహించే బ్రహ్మరథోత్సవానికి సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కదిరి డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. 600 మంది సివిల్ పోలీసు సిబ్బంది, 100 మంది స్పెషల్ పార్టీ, ఆర్మ్ రిజర్వ్ పార్టీ, 100 మంది ఎపిఎస్పీ పార్టీలకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, 60 మంది మఫ్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రత్యేక నిఘా ఉంచినట్లు డిఎస్పీ తెలిపారు. డ్రోన్, అత్యాధునిక సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

ఏర్పాట్లు సిద్ధం : నేడు జరిగే బ్రహ్మోత్సవ (రథోత్సవాని)కి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట చొరవతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రథోత్సవానికి వచ్చే భక్తులకు ప్రతి ఒక్కరికి దర్శన భాగ్యం కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఉప కార్యనిర్వహణ అధికారి తెలిపారు. తిరువీధుల్లో తాగునీటి సౌకర్యంతోపాటు తాత్కాలిక, బయోటాయిలేట్లు ఏర్పాటుచేశామన్నారు. రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

దోచుకున్నోడికి దోచుకున్నంత దాచుకున్నోడికి దాచుకున్నంత...!

- తప్పుచేసి దొరికినా..తగ్గేదేలే.!
- ఏడాదికి రూ. 43.20 కోట్ల ఖ'నిజం' దోపిడీ
- రాయల్టీ రూపంలో ఏడాదికి రూ. 5 కోట్ల ఎగనామం.!
- అధికారులు తనిఖీలు చేయరు..అక్రమార్కులు తరలింపు ఆపరు.!

పెద్దవడుగూరు(తాడిపత్రి),మార్చి9, ప్రభాతవార్త

ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగపడాల్సిన సహజ సంపద కొందరు అక్రమార్కులు, అవినీతి అధికారులకు మాత్రమే వరంగా మారుతోంది. తాడిపత్రి డివిజనల్ గనులు, భూగర్భశాఖ కార్యాలయం పరిధిలోని పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలో స్టేట్‌లైట్, డోలమైట్ ఖనిజ తవ్వకాల్లో దోచుకున్నోడికి దోచుకున్నంత.. దాచుకున్నోడికి దాచుకున్నంత అనే రీతిన దోపిడీ సాగుతోంది.

ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కుల ఘనులు ఖనిజాన్ని కొల్లగొట్టి యథేశ్చగా సంపదను మింగేస్తున్నారు. అక్రమార్కులు చెలరేగిపోతున్నా అడ్డుకునే యంత్రాంగమే కనిపించడం లేదు. ఎలాంటి అధికారిక అనుమతి లేకుండా ఏకంగా యంత్రాలను అమర్చుకొని దోపిడీ సాగిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో, రాత్రి వేళల్లో తవ్వకాలు సాగిస్తున్నారంటే పొరపడినట్లే. కార్యాలయాలు పనిచేస్తున్న రోజుల్లోనే.. పట్టపగలే దర్జాగా దోపిడీ పర్వం సాగుతోంది. స్వార్థపరుల దెబ్బకు భూగర్భం చిధ్రమవుతోంది. క్రిష్టిపాడు రెవెన్యూ పరిధిలోని కొండుపల్లిలో భూమి కొనగానే యథేశ్చగా భూర్భంలోని ఖనిజాని తోడేసి రూ. కోట్లు కొల్లగొట్టిన దొంగలపై అటు రెవెన్యూ అధికారులు, ఇటు గనుల శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే అధికార యంత్రాంగం ఏ స్థాయిలో వత్తాసు పలుకుతోందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

:తప్పు చేసి దొరికినా..తగ్గేదేలే..!

కొండుపల్లి సమీపంలో సుమారు 42 భూగర్భ గనులుండగా పదుల సంఖ్యలోపే పక్కా అనుమతులుండి నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుంటాయి. ఏఎంపీ, ఈసీ, సీఎఫ్ఈ, సీఎఫ్‌వో, బ్లాస్టింగ్ అగ్రిమెంట్, మైన్స్ మేనేజర్, కార్మిక శాఖకు గ్రాంట్ ఆర్డర్, వర్క్‌ఆర్డర్‌ల అప్పగింత వంటి నిబంధనలు పాటించకుండా పనిచేసేవే 30కి పైగా ఉంటాయని సంబంధిత శాఖ సిబ్బందే చెబుతుంటారు. నిబంధనలు అతిక్రమించి ఖనిజాన్ని తోడేస్తున్న 18 మంది తోడేళ్లలాంటి 'ఘనుల'ను విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వారికి విధించిన రూ. 97.06 కోట్లు జరిమానా సొమ్మును ఎగ్గొట్టడానికి రివిజన్ కమిటీ, కోర్టులను ఆశ్రయించేలా కొందరు అధికారులే సలహాలిచ్చి పంపుతున్నట్లు ఆరోపణలున్నాయి. వీరికి తిరిగి ఆ అధికారులే రాయల్టీలు ఇచ్చి యథేశ్చగా అదే గనుల్లో తవ్వకాలు జరుపుకోవడానికి సహకరిస్తుండటం గమనార్హం. అంతేగాక రాయల్టీలు లేకుండా కొందరు, పాత రాయల్టీలతో ఇంకొందరు, తప్పుడు రాయల్టీలతో మరికొందరు ఖనిజాన్ని తరలిస్తూ ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఎగనామం పెడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటే చాలు ఎవరెంత దోచుకున్నా మనకెందుకులే అన్నట్లు

మిగతా 3లో...

అక్రమ రవాణాకు అడ్డుకట్టేది..!

ఆర్డీటీ సంస్థ ఏం ద్రోహం చేసిందని ఎఫ్‌సీఆర్‌ఏను నిలిపివేశారు..?!

- పేదలకు కూడు, గూడు, గుడ్డ ఇచ్చి జిల్లా సమగ్రాభివృద్ధి పాటుపడటమే తప్ప?
- కింద, పైన ఎన్డీపీ ప్రభుత్వాలే..అయినా చంద్రబాబు గట్టిగా ప్రయత్నించరు
- 'సేవ్ ఆర్డీటీ' అఖిలపక్ష ధర్నాలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- ఆర్డీటీ సేవలు ఆగిపోతే పేదలకు నష్టమన్న డీసీసీ అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి
- ప్రభుత్వాలు దిగివచ్చేలా ఉద్యమం ఉద్ధృతానికి సీపీఐ, సీపీఎం పార్టీల పిలుపు
- ఉద్యమ సెగ ఢిల్లీకు తాకాలన్న విద్యార్థి, యువజన, ప్రజా, కుల సంఘాలు

ఉరవకొండ పట్టణంలో జరిగిన భారీ ధర్నా దృశ్యం

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త

ఆర్డీటీ సంస్థ ఎవరికి ఏ ం ద్రోహం చేసిందని సంస్థ విదేశీ విరాళాలు సమకూర్చుకోకుండా ఎఫ్‌సీఆర్‌ఏను నిలిపివేశారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సేవ్ ఆర్డీటీ పేరుతో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలో సోమవారం నిర్వహించిన భారీ ధర్నాకు విశేష స్పందన కనిపించింది. ధర్నాకు సంపూర్ణ మద్దతునిచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రమణ, సీపీఐ, సీపీఎం పార్టీల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, ఎస్సీ, ఎస్టీ, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మధుకర్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, ఎం.బసవరాజు అధ్యక్షత వహించారు.

అంతకు ముందు వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు జరిగాయి.

మోదీ, అమిత్‌షాలకు మతం పిచ్చి పట్టింది:

ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలకు మత పిచ్చి పట్టిందని ఆర్డీటీ లాంటి వెలకట్టలేని సేవలందిస్తున్న సంస్థకు మతం ముద్రవేసి ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఆర్డీటీ సంస్థ జిల్లాలో

మిగతా 3 లో...

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- ఆడపిల్లలు అందరింట అదృష్ట లక్ష్మిలు ...రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.
- ప్రతి ఇంటి నుంచి ఓ మహిళా పారిశ్రామిక వేత్త కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం..
- అంగన్వాడీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం ..మంత్రి సవిత భరోసా..

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మహిళలకు సన్మానం చేస్తున్న మంత్రి సవిత.

మడకశిర టౌన్ మార్చి 9 ప్రభాతవార్త.

డ్వాక్రా సంఘాలకు రూ.375.15కోట్ల చెక్కును అందించిన మంత్రి సవిత..15మంది మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించిన ఎం.ఎస్.రాజు. మడకశిర నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వేలాది మంది మహిళలు నియోజకవర్గవ్యాప్తంగా పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ:ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. మహిళలకు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన ఘనత తెలుగుదేశంపార్టీ సొంతం. అన్న ఎన్టీఆర్ మొదలు నేడు చంద్రబాబు, యువమంత్రివర్యులు నారా లోకేష్ వరకు మహిళా సంక్షేమమానికి తొలిప్రాధాన్యతనిస్తూ మహిళలకు సముచిత గౌరవాన్ని ఇస్తున్నారు. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువమంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోని పలు డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి పథకం కోసం రూ.375.15కోట్ల చెక్కును డ్వాక్రా మహిళలకు మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అందించారు. మడకశిర నియోజకవర్గంలోని 15మంది గర్భిణీ స్త్రీలకు సొంత అన్నయ్య చేసిన విధంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వారికి చీర, సారె పెట్టి సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ మన జీవితంలో అడుగడుగునా

మిగతా 4లో...

నిన్న పునర్విక.. నేడు కేయాన్ష్...

ఎస్ఎంఏ టైప్–2 వ్యాధి బారిన పడిన చిన్నారులు

- రూ.16 కోట్ల ఇంజక్షన్ అవసరమన్న వైద్యులు...
- ఆపన్న హస్తం అందించాలని తల్లిదండ్రుల వేడుకోలు

ఎస్ఎంఏ టైప్-2 వ్యాధితో బాధపడుతున్న కేయాన్ష్

తల్లిదండ్రులతో కేయాన్ష్ (ఫైల్‌ఫోటో)

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

కోటి మందిలో ఒకరిని ఆశించే ఎస్ఎంఏ టైప్–2 వ్యాధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరికి సోకింది. కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన పునర్విక మొదటి ఎస్ఎంఏ టైప్–2 బాధితురాలు కాగా సత్యసాయి జిల్లా లేపాక్షికి చెందిన నటరాజ్, శైలజల 8 నెలల కుమారుడు కేయాన్ష్‌కు ఎస్ఎంఏ టైప్–2 వ్యాధి సోకడం శోచనీయం. పునర్వికకు పలువురు దాతలతో పాటు రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ ఆపన్న హస్తం అందించారు. లేపాక్షికి చెందిన నటరాజ్, శైలజలు బ్రతుకుతెరువు కోసం బెంగళూరుకు వెళ్లి చిరుద్యోగం చేస్తున్నారు. గత కొంతకాలంగా తన కుమారుడు కేయాన్ష్ అనారోగ్యానికి గురికావడంతో ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. లక్షలాది రూపాయలు వెచ్చించినా తన కుమారుని ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తల్లిదండ్రులు డాక్టర్‌ను మరిన్ని ఇతర పరీక్షలు చేయాలని అభ్యర్థించారు. ఇందులో భాగంగా చేసిన పరీక్షల్లో కేయాన్ష్‌కు ఎస్ఎంఏ టైప్–2 వ్యాధి ఉన్నట్టు నిర్ధారించారు. డాక్టర్లు తల్లిదండ్రులకు పలు రకాలుగా నచ్చజెప్పి వ్యాధి లక్షణాలను వివరించారు. 16 కోట్ల విలువైన ఇంజక్షన్ మీ కుమారుడికి అవసరమని తెలియచెప్పారు. దీంతో తన కుమారుడికి వచ్చిన వ్యాధిని చూచి తల్లిదండ్రులతో పాటు మధ్యతరగతి కుటుంబానికి చెందిన లేపాక్షిలోని దైరీ శ్రీరామప్ప కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ బిడ్డను రక్షించుకునేందుకు వారు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు. తమకు అవసరమైన నిధుల సేకరణకు ప్రజలను, ప్రభుత్వాన్ని వేడుకోవడం అందరిని కలిచివేస్తోంది. తగిన సాయం అందించాలని వారు కోరుతున్నారు.

అనుకున్నదొక్కటి... అయ్యిందొక్కటి...!

- రెసిడెన్షియల్ శిక్షణకు 6015 మంది విద్యార్థులు ఎంపిక
- అందులో శిక్షణ పొందింది కేవలం 207 మందే
- ఇలా కావడానికి అనేక కారణాలు
- నేటితో ముగియనున్న రెసిడెన్షియల్ శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ నిర్వహించిన రెసిడెన్షియల్ శిక్షణ అనుకున్నదొక్కటి... అయ్యిందొక్కటి అన్న చందంగా మారింది. ఈ శిక్షణ మంగళవారం తో ముగియనుంది. 6015 మందికి పైగా పదో తరగతి విద్యార్థులను రెసిడెన్షియల్ శిక్షణకు గుర్తించినప్పటికీ అందులో కేవలం 1150 మంది శిక్షణకు జాయిన్ అవడానికి ఆసక్తి చూపారు. అందులో కేవలం 409 మంది మాత్రమే జాయిన్ కాగా... మధ్యలో 216 మంది వెనక్కి వెళ్లిపోయారు. ప్రస్తుతము 193 మంది మాత్రమే శిక్షణ పొందడం గమనార్హం. అనంతపురం జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 19147 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. అందులో లాంగ్ ఆబ్సెంట్ 365 మంది, సి గ్రేడ్ విద్యార్థులు 2621 మంది, డి గ్రేడ్ విద్యార్థులు 3494 మంది, మొత్తం 6015 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి నెల రోజులు రెసిడెన్షియల్ శిక్షణ నిర్వహించడానికి విద్యాశాఖ మంచి నిర్ణయం తీసుకుంది. అలా గత నెల పదో తేదీ నుండి ఈనెల 10వ తేదీ వరకు శిక్షణ నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. శిక్షణ కోసం గుర్తించిన విద్యార్థులను జాయిన్ చేయించడానికి సంబంధిత పాఠశాలల హెచ్ఎం, ప్రిన్సిపాల్స్, మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంఈఓ లు, హెచ్ఎంలు ,ప్రిన్సిపాల్స్ శ్రమించి 1150 మంది విద్యార్థుల తో శిక్షణకు జాయిన్ అవుతామని అనుమతి తీసుకున్నారు. అయితే అలా అనుమతి ఇచ్చిన విద్యార్థులలో కేవలం 409 మంది విద్యార్థులు మాత్రమే శిక్షణకు జాయిన్ అయ్యారు. బాలికలను ఆయా కేజీబీవీలు, బాలురులకు ప్రభుత్వ హాస్టల్స్ లో శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేశారు. కేజీబీవీల్లో అక్కడ పనిచేస్తున్న టీచర్లు సబ్జెక్టులు బోధిస్తున్నారు. అయితే బాలురు జాయిన్ అయిన హాస్టల్స్ లో ఇలాంటి సబ్జెక్టు టీచర్లను కేటాయించలేదని తెలిసింది. దీంతో 216 మంది మధ్యలో వెనక్కి పోయారు. మిగిలిన వారిలో 104 మంది బాలురు, 103 మంది బాలికలు ఉన్నారు. ఈ శిక్షణ ఈ నెల పదో తేదీ (మంగళవారం) తో ముగియనుంది. 6 వేలు మందికి పైగా విద్యార్థులను రెసిడె న్షియల్ శిక్షణకు గుర్తిస్తే అందులో శిక్షణ ముగిసే నాటికి 207 మంది విద్యార్థులు మాత్రమే ఉండడాన్ని చూస్తే అనుకున్నదొకటి.. అయ్యిందొకటి అన్నవి అర్థమవుతుంది. విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉన్నపలంగా నిర్ణయం తీసుకోవడం, పలువురు మండల విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ నిర్లక్ష్యం చేయడం, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను



పంపిస్తామని చెప్పి పంపించకపోవడం, శిక్షణకు జాయిన్ అయిన వారిలో సగం మంది వెనక్కి వెళ్లిపోవడం లాంటి కారణాలతో ఈ శిక్షణ అందరూ విద్యార్థులు పొందలేక పోయారు. అయితే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇలాంటి మంచి నిర్ణయాలు తీసుకునేటప్పుడు వెంటనే కాకుండా ముందుగానే తీసుకుంటే అది సక్సెస్ అవుతుందని విద్యాశాఖలో పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ఈ విషయం పైన జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు ను వార్త రిపోర్టర్ వివరణ కోరగా... స్పందించలేదు.

02ATP09_02ATP09.qxd 09-03-2026 PM 11:46 Page 1

ఏకగ్రీవంగా ఎన్నికైన కుంచటిగ వక్కలిగ సంఘం డైరెక్టర్లు

నూతనంగా ఎన్నుకోబడిన కుంచటిగ వక్కలిగ సంఘం డైరెక్టర్లు

మడకశిర మార్చి 09 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని శ్రీ మిట్టబండ ఆంజనేయ స్వామి దేవాలయంలో మడకశిర మండలం నుంచి కుంచటిగ వక్కలిగ సంఘం నూతనంగా డైరెక్టర్లును ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు. మడకశిర మండలం నుంచి దేవన్న, ఆమిదాలగొంది పంచాయతీ నుండి బి రామప్ప, బుళ్ళ సముద్రం పంచాయతీ నుండి హనుమంతప్ప, కదిరేపల్లి పంచాయతీ నుండి రిటైర్డ్ ఆర్మీ నరసింహమూర్తి, హరే సముద్రం పంచాయతీ నుండి డిబి నాగరాజు, గౌడనహల్లి పంచాయతీ నుండి మాలే గౌడ్ లను డైరెక్టర్లుగా ఎన్నుకొన్నామని కుంచటిగ వక్కలిగ కుల బాంధవులు తెలియజేశారు.

పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

చిలమత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో గ్యాస్ ధరలు పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత భారాన్ని మోపిందన్నారు. అమెరికా, ఇరాన్ యుద్ధం సాకు చూపుతూ వంట గ్యాస్ ధరలు పెంచడం హేమమైన చర్యన్నారు. గల్ఫ్ దేశాల చమురు వనరుల కోసం యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్న శక్తులను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, సుధాకర్, లక్ష్మినారాయణ, నరసింహ, ఆదినారాయణప్ప, గంగరాజు, ఆదినారాయణరెడ్డి, నాగరాజు, గోపాలప్ప, నారాయణప్ప, నాగమణి, రజీయమ్మ, ముద్దమ్మ, ఆదిలక్ష్మి, రామాంజనమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బి జె పి యువమోర్చా కోశాధికారిగా ఆలదపల్లి జే. రంగనాథ్

అమరాపురం మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు జె. రంగనాథ్ ను సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కోశాధికారిగా ఎంపిక చేసినట్లు జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడు బిల్లు కుళ్ళాయప్ప యాదవ్ జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి యువ మోర్చా ట్రెజరర్ ఆలదపల్లి జె. రంగనాథ్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో కట్టబెట్టిన జిల్లా బిజెపి యువ మోర్చా కోశాధికారి పదవికి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా బిజెపి యువ మోర్చా కమిటీ యందు జిల్లా ట్రెజరర్ గా తనకు అవకాశం కల్పించిన జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు బిల్లు కుల్లాయప్ప యాదవ్ కి, రాష్ట్ర బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మందలపల్లి బసవరాజ్ కి ,సత్యసాయి జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ చిట్టనడుకు మంజునాథ్ కి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ కి, సీనియర్ బిజెపి నాయకులు ఆగలి ఈర లక్కప్పలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా పోరాటాలకు తోడ్పాటు అందించండి

విరాళాల సేకరిస్తున్న సిపిఐ మండల నాయకులు విరాళాలు అందించండి

సోమందేపల్లి మార్చి 9 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరు సమస్యలపై పోరాటాలకు విరాళాలు అందించండి పోరాడడానికి తోడ్పాటు ఇవ్వండి అంటూ సిపిఐ నాయకులు విరాళాల సేకరణలో పేర్కొన్నారు సోమవారం సమస్యల కై గడపగడపకు సిపిఐ అంటూ ఇంటింటికి పోయి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటాలు సిపిఐ పార్టీ ఆవిర్భవించి 101 సంవత్సరం అయినా తరుణంలో ఎన్నో ప్రజా పోరాటాలు ఎన్నో నిర్బంధాలు ఎన్నో బలిదానాలు ఎదుర్కొని కార్మికులు కష్టజీవులు పేదల కోసం నిరంతర రాజీలేని ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాలు చేస్తూ ప్రజలకు అండగా నిలబడ్డ ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీని ఆదరించండి విరివిరిగా విరాళాలు ఇచ్చి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి సహకరించండి అని గడపగడపకు తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి, గోరంట్ల సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నార్సింపల్లి ఆంజనేయులు,చేనేత జిల్లా నాయకులు షీలా నారాయణస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ ,సహాయ కార్యదర్శులు చాంద్బాషా, అంజనమ్మ, గంగరాజు,శ్రీకాంత్,హెచ్ కె ఆంజనేయులు,రామాంజనమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

చలివేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు సోమవారం కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కార్యాలయానికి వచ్చే అర్జీదారులు, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న మూడు నెలల పాటు ప్రజలకు నిరంతరం తాగునీటిని అందిస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు కంచిసముద్రం సదాశివరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు అన్నదానం

గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల ప్రభుత్వాసుపత్రి లో ప్రతి నెలా 9వ తేదీన నిర్వహించే నారాయణసేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం భక్తి భావంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే గర్భిణీ మహిళలకు అన్నప్రసాదం అందించడం ఈ సేవా కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీ మహిళలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయవెంకటశివారెడ్డి, గోరంట్ల సమితి కన్వీనర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు సునీత, రత్నమ్మ, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు సేవ చేయడం ద్వారా సమాజానికి సహాయం చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వారికి కొంత ఉపశమనం కలిగించగలగడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ ఉష, తేజస్విని, సేవాదళ్ సభ్యులు సుబ్బరాయుడు, సునీత, రత్నమ్మ, దేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎందరో మహిళలు దేశానికి వన్నెతెచ్చారు

-ఆదర్శ విద్యాసంస్థలో...అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్ పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వక్తలు ప్రసంగిస్తూ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రాధాన్యతను సంతరించుకుని ముందుకు దూసుకెళుతున్నా రన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉపాధి ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా 33 శాతం రిజర్వే షన్లను కల్పించడం జరిగిందన్నారు. వభారతదేశంలో ఎందరో నారీమణులు ముఖ్యంగా ఇందిరాగాంధీ, సరోజినీనాయుడు, దుర్గాభాయి దేశముఖ్, జయలలిత, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్నతమైన పదవులను అలంకరించి దేశానికి వన్నె తెచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, అధ్యాపక బృందం కవిత, ధనమ్మ, ఉష, జరీనా, తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం

అన్నం వడ్డిస్తున్న తెదేపా నాయకులు

సోమందేపల్లి మార్చ్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం కోసం వస్తు న్న గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ గత 7 సంవత్సరాలు 3 నెలలుగా పౌష్టికాహారము , ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు .ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు గర్భిణీలకు భోజనం వడ్డించారు మంత్రి కవితమ్మ వారి ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులను అవరోధించాలని ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సిద్ధ లింగప్ప, వడ్డే సురేష్, కన్వీనర్ వెంకటేష్,శివ శంకరయాదవ్ రత్నమ్మ, అనసూయమ్మ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ల ద్వారా త్రాగునీరు అందించండి

నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్

అమరాపురం మార్చి 9 ప్రభాతవార్త

అమరాపురం మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో 2015 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతంలో కూడా శుద్ధమైన తాగునీటిని ప్రజలకుఅందించాలనే దృఢ సంకల్పంతో ప్రారంభిస్తే గత వైకాపా ప్రభుత్వంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను పూర్తిగా విస్మరించి శుద్ధమైన తాగునీటికి సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో అప్పటినుండి నేటిదాకా ఎన్టీఆర్ సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ లు నిలిచిపోయి నిరుపయోగంగా మారాయి. గతంలో అనేకసార్లు దీనిపై అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ప్రజలు హాలుకూరు, గౌడనకుంట గ్రామ ప్రజలు తెలియజేశారు. చాలా మంది ఫ్లోరైడ్ నీటి కారణంగా కాళ్లు చేతులు నొప్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ లను ప్రారంభించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని హాలుకూరు, గౌడనకుంట గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ లోపంతో ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వం వెచ్చించి నిర్మించిన వాటర్ ప్లాంట్లు మండలంలో అనేక గ్రామాల్లో దృష్టి బొమ్మల ప్రజలకు దర్శనమిస్తున్నాయి గాని ఇలాంటి ఉపయోగం లేకపోవడం విచారకరం. ఈ ఓ ఆర్ డి ప్రసాద్ మాట్లాడుతూ సత్వరమే గ్రామపంచాయతీకి ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తక్షణం మరమ్మతు చేసి శుద్ధ జనాలను ప్రజలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో ఎన్టీఆర్ సృజన స్రవంతి వాటర్ ప్లాంట్లను ప్రారంభించి ప్రజలకు ఫ్లోరైడ్ రహిత త్రాగునీటి నిందించాలని ఆయా గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

ధర్మవరం ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర హెల్త్ జాయింట్ కమిషనర్

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న హెల్త్ జాయింట్ కమిషనర్

ధర్మవరం,మార్చి9,ప్రభాతవార్త

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓపి రిజిస్ట్రేషన్ విభాగం మరియు పలు వార్డులను పరశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన,రోగుల సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రిలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు,అవసరమైన ఎమర్జెన్సీ మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ఈ నిధులను ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఆసుపత్రి కమిటీ సభ్యుల ఆమోదంతో ఈ నిధులను వినియోగించవచ్చని వివరించారు. అలాగే ఆసుపత్రిలో అన్ని విధాల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఎక్కువ మంది పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి పాత్రికేయులు కూడా సహకరించాలని కోరారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా రోగులను ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ నియోజకవర్గం కావడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని తెలిపారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలకు

వేడి నీటి పరికరాలు వితరణ

కస్తూరిబా గాంధీ పాఠశాలకు వేడి నీటి పరికరాలు అందజేస్తున్న గంగుల కుంట గోపాల్ రెడ్డి

తాడిమర్రి మార్చి 9 (ప్రభాతవార్త)

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏర్పాటుచేసిన సంస్కృతి సేవా సంస్థ ఆశయాలకు అనుగుణంగా స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలకు సుమారు 60, వేల రూపాయలు విలువ గల రెండు వేడి నీటి పరికరాలు అందజేయడం జరిగిందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ ఆధ్వర్యంలో రెండు వేడి నీటి పరికరాలు పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థిని ల సౌకర్యార్థం 50 లీటర్ల నీటి సామర్థం ఉన్న రెండు వేడి నీటి పరికరాలను అందజేయడం జరిగిందని అన్నారు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశయాల నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని తమకు ఉన్న దాంట్లో కొంత సమాజసేవ కు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్య భద్రతకు హెచ్‌పీవీ టీకాలు ప్రధానం: హరీష్ బాబు

విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యులు

ధర్మవరం,మార్చి9,ప్రభాతవార్త

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ (బీశిజు) టీకాలు వేయడం ద్వారా భవిష్యత్తులో సంభవించే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు రక్షణ కల్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా బాలికల భవిష్యత్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు.అలాగే తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు మరియు టీకా కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యుపి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఈశ్వర్

లేపాక్షి, మార్చి 9 ప్రభాతవార్త

భారతీయ జనతా యువమోర్చా లేపాక్షి మండల నూతన అధ్యక్షుడిగా ఈశ్వర్ నియమితులయ్యారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమక్షంలో ఈ నియామక ప్రక్రియ కొనసాగింది. గత 10 ఏళ్లుగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తూ, యువతలో చైతన్యం నింపుతున్న ఈశ్వర్ సేవలను గుర్తించిన పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు అధ్యక్షుడిగా కొనసాగిన సుమంత్‌రెడ్డి తన వ్యక్తిగత ఆరోగ్య కారణాల దృష్ట్యా బాధ్యతల నుండి తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో తన స్థానంలో సమర్థుడైన ఈశ్వర్‌ను నియమించాలని ఆయన స్వయంగా ప్రతిపాదించారు. సుమంత్‌రెడ్డి అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షులు నరసింహమూర్తి, పార్టీ పెద్దల ఆమోదంతో ఈశ్వర్‌ను నూతన అధ్యక్షుడిగా ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛరథం ప్రారంభం

రామగిరి, మార్చి 9 ప్రభాతవార్త

ప్రభుత్వం పంచాయితీరాజ్, గ్రామీణ శాఖ వారి ఆదేశాలతో మండలంలో స్వచ్ఛ రథం ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించనున్నట్లు ఎంపిడిఓ గంగావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి చెత్తను సేకరించి దానికి బదులుగా నిత్యావసర సరుకులు ఇచ్చేలా ఈ వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ అభివృద్ధి అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

పిహెచ్సిలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

గర్భవతులకు అన్నం వడ్డిస్తున్న దృశ్యం

చేన్నేకొత్తపల్లి, మార్చి 9 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలోని ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఏ సందర్భంగా సోమవారం డాక్టర్ రవినాయక్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మందులను అందజేశారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం చెన్నేకొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ తన సొంత ఖర్చులతో వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు 70 మందికి పౌష్టికాహారాన్ని అందజేశారు. అలాగే ఆసుపత్రి సిబ్బందికి భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవినాయక్ మాట్లాడుతూ..సికె పల్లి ఎస్ఐ సొంత ఖర్చులతో ఏడాదిపాటు ప్రతినెల గర్భవతులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని దీంతో సోమవారం వైద్యాధికారి రవి నాయక్ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది ఎస్సైను ఘనంగా సన్మానించారు.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దు...!

శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధర్మవరం,మార్చి9,ప్రభాతవార్త

పట్టణంలోని వార్డుల్లో శానిటేషన్ పనులకుగాని, చెత్త తరలింపుకు గాని ఎటువంటి ఆటంకాలు కలగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు బీజేపీ నాయకులు సూచించారు. నిన్నటి రోజు 24వ వార్డులో కొంతమంది మహిళలు నెలన్నరగా చెత్త తొలగించలేదని మున్సిపల్ సిబ్బందిపై ఆసహనం వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి వచ్చాయని. ఈ ఘటనపై బీజేపీ నాయకులు సోమవారం తెల్లవారుజామున ఇందిరానగర్ లోని మస్టర్ పాయింట్ దగ్గరికి వెళ్లి అధికారులను కలిసి శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం తగదని మళ్లీ ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని శానిటేషన్ అధికారులకు బీజేపీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ అంబటి సతీష్, పట్టణాధ్యక్షుడు జింకా చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ గౌడ్, జిల్లా మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి నబిరసూల్ మరియు మైనారిటీ మోర్చా నాయకులు దాదాపీర్, రోషన్ జమీర్ సూచించారు.

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

పెట్రోల్ బంక్ నందు తనిఖీలు చేస్తున్న దృశ్యం

బుక్కపట్నం, మార్చి 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని నాగనంద ఆశ్రమం దగ్గర గల పెట్రోల్ బంక్ ను లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, సేల్స్ ఆఫీసర్ వినీత్ ల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు బంక్ లో డిజిల్ , పెట్రోల్ ను కొలతలు తీసుకొని డెన్సిటీ, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. బాటిల్స్ లో పెట్రోల్ నింపకూడదని, బంకు దగ్గర త్రాగునీరు, టాయిలెట్, ఫైర్ డిస్టింగుష్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహులు, వి ఆర్ ఓ సురేష్, సి యస్ డి టి చిలకం కవిత తదితరులు పాల్గొన్నారు.

ఏపి ఎన్‌జిఓ ఉద్యోగుల ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళా ఉద్యోగులను సన్మానించిన దృశ్యం

మడకశిర మార్చి 09 ప్రభాతవార్త

మడకశిర తాలూకా ఏపి ఎన్ జి ఓ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్ అండ్ బి సమావేశ భవనం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను నిర్వహించి మహిళా ఉద్యోగులైన ఎంపిడి ఓ సోనీ బాయి మరియు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి మరియు ఇతర అన్ని శాఖల మహిళా ఉద్యోగుల ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . మన రాష్ట్ర ఏపి ఎన్ జిఓ అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించామని వాటిని మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ సెక్రటరీ సిబ్గత్ ఉల్లా, మడకశిర తాలుకా అధ్యక్షులు ఎల్.రాము మరియు కార్యదర్శి ట్రెసరీ హరినాథ్, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.అనిల్‌కుమార్ వైస్‌ప్రెసిడెంట్‌లు రంగనాథ్, ఎస్.రమేష్‌నాయక్,ఏ.వి.రాజేష్ బాబు మరియు జాయింట్ సెక్రటరీలు యం.దిలీప్ కుమార్, బి. షిఫా కౌసర్, సిఎస్.మల్లప్ప, ఉమెన్ సెక్రటరీ జిమల్లీశ్వరి, ట్రెజరర్ బిటి. నలినాక్షి, వుమెన్ వింగ్ కన్వీనర్ కైసర్ బేగం సభ్యులు కావ్య, అంబిక, మమత మడకశిర తాలూకా విశ్రాంత ఉద్యోగుల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున మరియు ఫక్రుద్దీన్ ఇతర అన్ని శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

అగళి, మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇనగలూరు అగళి సచివాలయాలను ఎంపిడిఓ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. ఉద్యోగులు వేళలు పాటించాలని సూచించారు. ఉద్యోగం అంటే కేవలం అటెండెన్స్ మీద శ్రద్ధ పెట్టి ఉదయం సాయంత్రం వేయడమే కాదని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ఉద్యోగానికి ఎగనామం పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్, కార్యదర్శి పరమేష్ హెచ్చరించారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు 32 మంది ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో శ్రీ బాలాజీ విద్యాసంస్థల మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తదితరులు

నియామక పత్రాలను చూపుతున్న అభ్యర్థులు

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్డులోని శ్రీ బాలాజీ పీజీ కళాశాల (ఎంసీఏ)లో ప్రముఖ సంస్థలు వన్ పాయింట్ వన్ (1పాయింట్ 1) మరియు వర్చుయెల్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులకు ప్రాసెస్ అసోసియేట్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్.. ఉద్యో గాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ నియామకాల్లో దాదాపు 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్వహించిన ఆపరేషన్స్ రౌండ్, గ్రూప్ డిస్కషన్ ద్వారా మొత్తం 32 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో ఎంసీఏకు చెందిన 25 మంది, ఎంబీఏకు చెందిన 7 మంది ఉన్నారు. ఎంపికైన విద్యా ర్థులను బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో ఉద్యోగాల కోసం నియమించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్, ప్రిన్సిపాల్ డా.సి.మన్మథేశ్వర రెడ్డి అభినం దించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యాభ్యా సంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టితే ప్రాంగణ నియామకాల ద్వారా మంచి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రముఖ కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి ప్రాంగణ నియా మకాలు నిర్వహించడం జరుగుతోం దన్నారు. విద్యార్థు లు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి కెరీర్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రాంగణ నియామక అధికారి బాబా ఫక్రుద్దీన్, సంస్థ ప్రతినిధులు, ఎంసీఏ విభాగాధిపతి కబీర్ బాషా, ఎంబీఏ విభాగాధిపతి సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ మన మిత్ర ద్వారా ఎస్ఎస్‌సి హాల్ టికెట్లు డౌన్‌లోడ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 9 ప్రభాతవార్త

పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు నేరుగా 10వ తేది మంగళవారం నుంచి డౌన్‌లోడ్ వాట్సాప్-మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 9552300009కి హై అనే సందేశాన్ని పంపాలని, చూజ్ సర్వీస్‌ను లేదా సేవను ఎంచుకుని పైన క్లిక్ చేయాలి, తర్వాత ఎడ్యుకేషన్ సర్వీసెస్ లేదా విద్యా సేవలు అని ఎంచుకోవాలి, తర్వాత ఏపి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్, మార్చి-2026 హాల్ టికెట్స్‌ని ఎంచుకోవాలి, తర్వాత విద్యార్థి అడ్మిషన్ నెంబర్, పుట్టిన నేతిని నమోదు చేసి, మీ హాల్ టికెట్‌ను స్వీకరించడానికి కన్‌ఫార్మ్‌పై క్లిక్ చేయడంతో హాల్ టికెట్ డౌన్లోడ్ అయిన వెంటనే తమ తమ వివరాలను సరి చూసుకోవాలి.

కాలువలు శుభ్రం

వార్త ప్రభావం

కాలువలను శుభ్రం చేస్తున్న దృశ్యం

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త

అపరిశుభ్రంగా మురికి కాలలో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు నిన్న ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో విజయ్ కుమారి, పంచాయతీ సెక్రెట రీ స్పందించి మురుగు కాలవ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రజ లు మాట్లాడుతూ.. వార్తలో వచ్చిన వెంటనే కథనానికి స్పందించి డ్రైనేజీని శుభ్రం చేయడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి

మాట్లడుతున్న సిపిఐ కార్యదర్శి నారాయణస్వామి

బుక్కరాయసముద్రం మార్చి 9 ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ శింగనమల నియోజ కవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ తోపాటు, వైకాపా, దళిత,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాడి 2 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని దుయ్యబ్డారు. ఇంత వరకు కొత్తఫించన్లు మంజూరుచేయడంలేదన్నారు. గ్రామీన ప్రాంతాల్లో ఇండ్లు లేని నిరుపేదలకు 3 సెంట్లు ఇంట స్థలం ఇస్తామన్నారు.ఇంతవరకు ఇంటిస్థలాలు మంజూరు చేయడంలేదు, ప్రక్కా గృహాలకు 4 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మిస్తామన్నారు.ఒక్క ఇండ్లుకూడ మంజూరు చేయలేదు,కాలనీల్లో మౌళిక సదుపాయాలు డ్రైనేజులు, వీదిదీపాలు,తాగునీరు,విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. కూటమి నాయకులు ఇసు క, ఎర్రమట్టి దోపిడి మీద ఉన్న ఆసక్తి ప్రజాసమస్యల పైన లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదు, రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పి ఇంతవరకు సాగునీరు అందించలేదు, సమస్యలను పరిష్కరించకుంటే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,వైకాపా శింగనమల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సర్పంచు పార్వతి, సిపిఐ మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ, ఎమ్మార్పీఎసన నాయకులు చిన్న ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య,కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము,వైకాపా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వరికూటి కాటమయ్య,సహాయ కార్యదర్శి రామాంజి నేయులు పూసల సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతు,, మర్రిస్వామి,తిరుపతయ్య,శ్రీనివాసులు పెద్దతిరుపతయ్య రాజు,తోపాటు పలువురు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సాయి కృష్ణను సత్కరించిన అహుడ చైర్మన్

అనంతపురం కల్చరల్, మార్చి 9 ప్రభాతవార్త

అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనల మేరకు జనసేన నాయకులు సాయికృష్ణ ఆధ్వర్యంలో 500 మందితో ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ సందర్బంగా సాయికృష్ణను జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ తన వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరింత మందితో ఉద్యమి సభ్యత్వాలు చేయించాలని టీసీ వరుణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లక్ష్మిప్రసాద్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వరి మడుగు ఆశా వర్కర్ మృతి

కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిఐటియు

సంతాపం వ్యక్తం చేస్తున్న దృశ్యం

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని వరిమడుగు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ వెంకటలక్ష్మి డయాలసిస్ కోసం ఆసుపత్రికి వెళ్తున్న సమయంలో కిడ్నీ ఫెయిల్యూర్ కావడంతో మృతి చెందారు. ఈ ఘటన పట్ల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు తక్కువ వేతనాలతో ఎక్కువ ఒత్తిడిలో పనిచేస్తూ చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. చనిపోయిన ఆశా వర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, అలాగే దహన సంస్కారాల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగమణి, యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, గాయత్రి, వరలక్ష్మి, అనిత తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందిస్తున్న ప్రతినిధులు

అనంతపురం సిటీ,

మార్చి 9 ప్రభాతవార్త

నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీలో పలు మైనార్టీ కుటుం బాలకు రంజాన్ తోఫాను పంపి ణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న సంకల్పంతో రంజాన్‌తోఫాను అందజేశారు. రోటరీ క్లబ్‌కార్యదర్శి శాంతరాజ్, బిజెపి మైనా ర్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫీ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు, కల్లూరు ఆనందరావుల ఆధ్వర్యంలో రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన పలకలు, బలపాలను సైతం ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ఆర్టీసీలో ఘనంగా మహిళా దినోత్సవం

ఆర్టీసిలో ఎన్ఎంయూ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం మార్చి 09 ప్రభాతవార్త

అంతర్జాయతీయ మహిళా దినోత్సవాన్ని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) ఆధ్వర్యంలో ఆర్టీసిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రీజనల్, డిపో కమిటీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి హాజరై మహిళా ఉద్యోగులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకంగా మారిందని, అన్ని రంగాల్లో స్వశక్తితో జీవనం చేస్తూ కుటుంబాలను తమదైన శైలిలో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి బాటలు వేయడం ఎంతో అభినందనీయమన్నారు. విధుల్లో అంకిత భావంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.భాస్కర్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఎం.అనిత, జోనల్ సంయుక్త కార్యదర్శి డి.ఎన్.రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముద్దుపాటి లక్ష్మినారాయణ, టి.ప్రతాప్ నారాయణ, జిల్లా నాయకులు పి.శశికళ, ఎం.శ్రీవాణి, జీవనలత, అనంతపురం, తాడిపత్రి, ఉరవకొండ డిపోల కార్యదర్శులు పి.రామాంజినేయులు, కె.జి.ఎన్. బాబు, ఎం.నారాయణస్వామిలతో పాటు 7డిపోల మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

భారత్ విశ్వ విజేతగా అవతరించడం గర్వకారణం

స్టేడియంలో సందడి చేస్తున్న మహాలక్ష్మి సిల్క్ హౌస్ హర్షద్ జైన్, విశ్వతేజ, రవితేజ

అనంతపురం కల్చరల్, మార్చి 9 ప్రభాతవార్త

వంద కోట్లకుపైగా భారతీయుల కల సాకారం అయింది. భారత్ విశ్వ విజేతగా గెలవడం ఎంతో గర్వకారణంగా ఉంది. టి20 ప్రపంచ కప్ ఫైనల్‌లో తలబడిన భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో అబ్బురపరిచిందని మహాలక్ష్మి సిల్క్ హౌస్ హర్షద్ జైన్, విశ్వతేజ, రవితేజ అన్నారు. ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించడం వల్ల కలిగిన అనుభూతి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు. భారత్ జట్టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చేసుకున్న సమయంలో ఆ ఆనంద క్షణాలు అనిర్వచనీ యమని మహాలక్ష్మి సిల్క్ హౌస్ హర్షద్ జైన్ అన్నారు.

పంచాయితీ రాజ్ ఇంచార్జ్ జేఈగా బాలనరసింహులు

బుక్కరాయసముద్రం మార్చి 9 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పంచాయతీరాజ్ ఇంచార్జ్ జేఈగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా బొమ్మలాటపల్లిలో విధులునిర్వహిస్తున్న బాల నరసింహులు నియమించినట్లు జిల్లా పంచాయిరాజ్ అధికారులు తెలిపా రు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ మద్దిలేటి వ్యక్తిగత కారణాలతో దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లడంతో మండలంలో జరుగుచున్న అభివృద్ది పనులు యధావిధిగా కొనసాగించడానికి అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. మండలానికి కొత్త ఇంజనీర్ వచ్చేవరకు బాలనరసింహులు ఇన్‌చార్జిగా కొనసాగుతారు.

విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసలు

- ఆర్టీసి ఆర్ఎం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ప్రాంతాయ రవాణాధికారి శ్రీలక్ష్మి

అనంతపురం మార్చి 09 ప్రభాతవార్త

ఆర్టీసిలో పనిచేస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ ప్రతిభ చాటుకుంటూ 159 మంది మహిళా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారని ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్ఎం) శ్రీలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక రీజనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది పద్మ నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ ఓర్పు, సహనంతో మహిళలు విధులు నిర్వర్తిం చాలని, మహిళా రిజర్వేషన్ల అమలు వల్ల సముచిత స్థానాలు దక్కుతున్నాయన్నారు. అవాంతరాలను, ఒడిదుడుకలను ఎదుర్కొని ధైర్యంగా ఆయా రంగాల్లో విధులు నిర్వర్తించేవారు అంకిత భా వంతో పనిచేయాలని, మహిళల భద్రతకు ప్రభు త్వాలు కూడా పెద్దపీట వేస్తున్నాయన్నారు. ఆర్ఎం శ్రీలక్ష్మి మాటాడుతూ వివిధ హోదాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్తమ ప్రతిభ కనబరచడం వల్లే ఆర్టీసి రీజి యన్ ఉత్తమ ఫలితాలను సాధించామన్నారు. విధుల్లో ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి నేరుగా తీసుకు రావాలని తక్షణం పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లాలోని వివిధ డిపోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు మహిళ ఉద్యోగులకు నగదు బహుమతులు,11 మందికి ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ ఏ.లక్ష్మిదేవి, అనంతపురం డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) నందినితో పాటు డిపోల మహిళా సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పరిధిలోని అరటి రైతులను ఆదుకోండి

- వైఎస్ఆర్‌సి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి

కలెక్టర్‌ను కలిసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైసిపి నేతలు

కలెక్టర్ ఓ.ఆనంద్‌కు వినతిపత్రం అందిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అరటి సాగు చేసి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకో వాలని వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం వారు ప్రజా ఫిర్యాదు కార్యక్రమ ంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనం ద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలోని ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటి ంచి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిం చాలని, మార్కెట్‌లో అరటి గెళలకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బుక్కరాయ సముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్‌రెడ్డి, పప్పూరు మధురెడ్డి, మదిరేపల్లి మదిరెడ్డి, రామాంజి నేయులు, నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు

- దాడులు నిర్వహించిన ఆరోగ్య అధికారులు

ప్లాస్టిక్ వినియోగిస్తున్న షాపుల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఆరోగ్య అధికారులు

అనంతపురం,

మార్చి09 ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యా వరణానికే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఎంతో వుందని, వ్యా పారులు, వినియో గదారులు వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నగరపాలక సంస్థ ఆరోగ్య అధి కారి బి.ఎల్.నరసింహా నగరప్ర జలకు పిలు పునిచ్చారు. సోమవారం కమిషనర్ ఎం.జస్వంతరావు ఆదేశాల మేరకు నగరంలోని ఆర్టీసి బస్టాండు ప్రాంతాలు, విద్యుత్ నగర్ సర్కిల్ పరిధిలోని దుకాణాలు, హోటళ్లపై తనిఖీలు నిర్వ హించి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా 45 కిలోల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని రూ. 12,500లు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, గోపాల్, నాగరాజు, మురళితో పాటు శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్

పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్ మార్చి 09 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గుత్తి ఫోర్ట్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో రెండు రోజుల పాటు గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలని, ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

దోచుకున్నోడికి దోచుకున్నంత..దాచుకున్నోడికి దాచుకున్నంత..!

రాయల్టీకి నామం..ఖనిజ దోపిడీ నిజం

తనిఖీలు మరచి జరిమానాలతో సరిపెడుతున్న డీఎంజీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమాల ఘనులు తప్పుచేసి దొరికినా తగ్గేదేలే అంటూ రెచ్చిపోతున్నారు.

ః ఏడాదికి రూ. 43.20 కోట్ల ఖనిజం దోపిడీ..! పత్రికల్లో వరుస కథనాలు రావడం, ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ఉన్నతాధికారుల దృష్టి కొండుపల్లి గనులపై పడింది. స్టీటైట్, డోలమైట్ గనుల్లో దాదాపు 15 గనులను మూసివేయమని, ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరుగుతోందని కొందరు అధికారులు గనుల యజమానులకు నచ్చచెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. మరి కొన్నింటిపై పట్టువిడువు ప్రదర్శించడం విశేషం. వీటిలో ఏడాది నుంచి రెండేళ్లుగా అక్రమ తవ్వకాలు సాగాయనేది బహిరంగ రహస్యం. ఒక్కో గని నుంచి ప్రతి నెల సగటున 300 టన్నుల ఖనిజం వెలికి తీస్తారు. అంటే 15 గనుల నుంచి 4,500 టన్నుల ఖనిజం దోపిడీకి గురవుతోంది. ఆ లెక్కన ఏడాదికి 54 వేల టన్నుల ఖనిజం ప్రభుత్వం కళ్లుగప్పి, అవినీతి అధికారుల సహకారంతో బహిరంగ మార్కెట్‌కు వెళ్లిపోతోంది. టన్ను రూ. 8 వేల వంతున విక్రయిస్తుండగా అక్రమార్కులు అడ్డదారిలో తరలిస్తున్న 54 వేల టన్నుల ఖనిజం విలువ సుమారు రూ. 43.20 కోట్లు ఉంటోందని అంచనా. ఇంత పెద్ద ఎత్తున ఖనిజదోపిడీ సాగుతున్నా రాష్ట్ర స్థాయి అధికారులు గాని, ప్రభుత్వ పెద్దలు గాని ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. భూమి కొంటూనే నింబధనలను తుంగలో తొక్కి..అధికారులను భయపెట్టి ఏడాదికి పైగా తవ్వకాలు సాగించిన ఓ గనిలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లించకుండా 6 వేల టన్నులు ఖనిజం కొల్లగొట్టిన ఘనులు ఇక్కడ ఉన్నారంటే గనుల శాఖ అంకితభావాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ రూ.4.5 కోట్లకు పైగా వెనకేసుకున్నాక, ఓ ప్రమాదం చోటు చేసుకున్నాక రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ హడావుడి చేసి ఈ గనిని మూసివేయడం విశేషం.

ఃరాయల్టీ..అంతా ఓ మాయాజాలం

అక్రమ గనుల్లో ఏడాదిలో తవ్వి తరలించిన 54 వేల టన్నులకు..ప్రభుత్వ లెక్కల ప్రకారం టన్నుకు రూ.900 లు వంతున రాయల్టీ రూపంలో రూ. 4.86 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండిపడింది. గనుల శాఖ చెబుతున్న వింతవాదన ఏమిటంటే అక్రమంగా తవ్వుకున్నట్లు బయట పడితే రూ.900ల రాయల్టీకి 6 రెట్లు జరిమానా విధిస్తామనేది. ఆ లెక్కన టన్నుకు రూ. 5,400 లు వంతున 54 వేల టన్నులకు రూ. 29.16 కోట్లు జరిమానా విధించవచ్చు. కానీ అక్రమార్కులు సదరు ఖనిజాన్ని బయట టన్ను రూ. 8 వేలకు అమ్ముకుంటుంటే వారు జరిమానా నిజాయితీగా చెల్లించినా టన్నుకు రూ. 2,600 లు మిగులుతుంది.ఆ ప్రకారం చూసినా ఏడాదికి రూ 14 కోట్లు ఏ నిబంధనలు పాటించకపోయినా అక్రమార్కుల జేబులోకి పోతోంది. జరిమానా అయినా చెల్లిస్తారా అంటే అదీ లేదు. తనిఖీల్లో తప్పులు దొర్లాయని రివిజన్ కమిటీ ముందుకు పోవడమో, కోర్టు మెట్లక్కడమో చాలా మందికి తెలిసిన విద్య. ఎలాగూ మళ్లీ తవ్వకాలు సాగించవచ్చనే ధీమా వారిది.

ఃరాష్ట్రస్థాయి అధికారులైనా ప్రత్యేక దృష్టి సారించి గాడితప్పిన 'ఘనులను' గాడిన పెడితే ప్రభుత్వానికి ఏటా రూ. కోట్లను ఆదా చేయవచ్చని, ప్రభుత్వ ఆదాయానికి పడుతున్న గండిని పూడ్చవచ్చని పలువురు పర్యావరణ ప్రేమికులు, కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఆర్డీటీ సంస్థ ఏం ద్రోహం చేసిందని ఎఫ్‌సీఆర్‌ఏను నిలిపివేశారు..?!

అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగిన ప్రదర్శన

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగిన ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

కరువును రూపుమాపడానికి, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగడానికి, పేద, ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందడానికి, మహిళా సాధికారత, రైతులకు చేయూత, విద్యార్థులు, యువజనులు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ ఐదున్నర దశాబ్దాలుగా ఏడాదికి దాదాపు 600 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సేవ చేస్తోందన్నారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించకుండా ఇబ్బందులకు గురి చేస్తుండటంతో నేడు సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారి, సంస్థ ఉద్యోగులకు జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పింఛన్, గ్రాట్యూటీ ఇవ్వలేక ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేంద్రం, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ఆర్డీటీ సంస్థ సేవలు, ప్రజలకు జరిగే నష్టాన్ని వివరించి ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరణకు కృషి చేయడంలేదని విమర్శించారు. రాబోవు రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి అసవరమైన జిల్లా బంద్, రాస్తారోకోలు, రోడ్ల దిగ్బంధనాలు, రైల్‌రోకోలు, జైల్‌బరోలు ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపజేయడం లాంటివి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్డీటీ సంస్థ కార్యకలాపాలు నిలిచిపోతే పేదలు తీవ్రంగా నష్టపోతారని ఇప్పటికైనా ఉద్యమాన్ని నీరుగార్చే ప్రకటనలతో కాలం వెల్లబుచ్చకుండా అధికార పార్టీల నాయకులు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ జరిగే వరకు సంస్థకు ప్రభుత్వం నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు.

బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు ఇదో నిదర్శనం:

ఎక్కడెక్కడి నుంచో వందల కోట్ల రూపాయలు విరాళాలు తీసుకొచ్చి ఇక్కడి ప్రజల అభ్యున్నతికి, జిల్లా సమగ్రాభివృద్ధికి ఖర్చు చేస్తున్న ఆర్డీటీ స్వచ్ఛంధ సేవా సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, కరువు జిల్లా అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వానికి నచ్చడంలేదని మండిపడ్డారు. ఆర్డీటీ సేవలు ఆగిపోతే వెనుకబాటుతనం, అంటరానితనం పెరిగిపోతుందని వాపోయారు. సేవా సంస్థలకు చేతనైతే ప్రోత్సహించాలిగాని, విరాళాలు సమకూర్చుకొని సేవా కార్యక్రమాలు చేయకుండా అడ్డుపడటం సహించరానిదన్నారు. ఆర్డీటీ సంస్థ ద్వారా లబ్ధిపొందిన, పొందుతున్న వారందరూ ఉద్యమంలోకి వచ్చి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు. లేకుంటే ఆర్డీటీ సేవలు పూర్తిగా నిలిచిపోయి, ప్రచారం జరుగుతున్నట్లు సంస్థ శ్రీలంకకో మరో దేశానికో తరలిపోయే పరిస్థితులన్నాయన్నారు. వెనుకబడిన ప్రాంతాల ఐక్య వేదిక, వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, విద్యార్థి, ప్రజా, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ దాదాపు ఏడాది కాలంగా కేంద్రంలో చలనం వస్తుందని వేచి చూశామని అయితే పరిస్థితులో ఎలాంటి మార్పు లేదు కాబట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాగా ధర్నా కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావడం విశేషంగా చెప్పాలి. ధర్నా అనంతరం అఖిల పక్షం నాయకులు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని ఈడీటీ వరప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

ఈ కార్య క్రమంలో ఎంపీపీ ఎం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ బోయ సుశీలమ్మ, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు జి.ఎర్రిస్వామిరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, సోమశేఖర్‌రెడ్డి, కౌడికి గోవిందు, జోగి వెంకటేష్, కరణం భీమరెడ్డి, మల్లెల జగదీష్, దయ్యాల నాగరాజు, డిష్ సురేష్, ఉస్మాన్, బి.ఆసీఫ్, ఆరే రాజశేఖర్, మంజునాథ్‌రెడ్డి, సాకే పురుషోత్తం, తేజ, కాంగ్రెస్ నాయకులు సోనియా శీనా, అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు, ఇమామ్, రాము, సీపీఐ నాయకులు ఎం.బి.చెన్నరాయుడు, గెన్నె మోహన్, డి.సుల్తాన్, సీపీఎం నాయకులు ఎ.రంగారెడ్డి, జి.విరుపాక్షి, కె.సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంటి గుత్త ప్రతి ఒక్కరు చెల్లించండి

- ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సొంత ఇల్లు కలిగిన వారందరూ తమ ఇంటి పన్ను చెల్లించాలని ఎంపిడిఓ భాస్కర్ గ్రామస్తులకు సూచించారు. ఆయన సోమవారం శింగనమల మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తు లతో మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ది చెందాలంటే నిధులుండాలని, మీరు చెల్లించే పన్నుల వల్ల మీ గ్రామం అభివృద్ది చెందుతుందని తెలిపారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, ఓబిరెడ్డి, నాగరాజు, గ్రామస్తులు సి.వెంకటేష్, జడేజా తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I DASTAGIR ATHIULLAH [OLD NAME] S/o DASTIGIR WAHAB SAB H.NO. 12-1-76-26A2, PRASANTH NAGAR, HINDUPUR SRI SATHYA SAI DISTRICT [A P] CHANGING MY NAME FROM DASTAGIR ATHIULLAH [OLD NAME] TO **DASTIGIR ATHIULLAH** [NEW NAME] HENCE FORTH, I AM BEING CALLED AS **DASTIGIR ATHIULLAH** FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I, AIESHA BANU DASTIGIR [OLD NAME] W/o DASTIGIR ATHIULLAH H.NO. 12-1-76-26A2, PRASANTH NAGAR, HINDUPUR SRI SATHYA SAI DISTRICT [AP] CHANGING MY NAME FROM AIESHA BANU DASTIGIR [OLD NAME] TO **KADAKTHUR AYEESHA BANU** [NEW NAME] HENCE FORTH I AM BEING CALLED AS **KADAKTHUR AYEESHA BANU** FOR ALL PURPOSES.

04ATP09_04ATP09.qxd 09-03-2026 PM 11:45 Page 1

గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని.. 20నెలల్లోనే చేసి చూపించాం

- ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదే.. ఎమ్మెల్యే పరిటాల సునీత - పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సునీత సమావేశం - 66మందికి, రూ58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సునీత - మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన దృశ్యం

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చేయని ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ 20నెలల్లోనే చేసి చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకె ళ్లాల్సి న బాధ్యత మీపై ఉందని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాల యంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులుకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ, మం డల, గ్రామ కమిటీల నియామకం గురించి చర్చించారు. పార్టీ కోసం పని చేస్తున్న వారికి కచ్చితంగా కమిటీల్లో ప్రధాన్యత ఉంటుందని ఎమెల్యే సునీత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి రోడ్లు, డ్రైనేజీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందించామన్నారు. వీటిన్నింటి గురించి మై టిడిపి యాప్ ద్వారా ప్రజలకు వివరించడంతో పాటు, నియోజక వర్గంలోని మండలాలు, గ్రామా ల్లో జరుగుతున్న కార్యక్రమాలను అప్లోడ్ చేయాలని సూచించారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ప్రచారం చేయాలన్నారు.

66మందికి, రూ58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ప్రమాదభీమా 5లక్షలు చెక్కు పంపిణీ :

రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తం 6మండలాలకు చెందిన 66మంది లబ్ధిదారులకు 58లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. అలాగే ఇటీవల రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామా నికి చెందిన గాదికుంట బాబు మరణించగా.. ఆయన కుటుంబానికి పార్టీ నుంచి ఐదు లక్ష ల ప్రమాద బీమా అందింది. బాబుకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో 5లక్షల బీమా అందించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేయగా.. పార్టీ కార్యాలయం నుంచి ఇన్సూరెన్స్ మంజూరు పత్రం పంపారు. దానిని బాబు కుటుంబసభ్యులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, బాబు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు, ఎమ్మెల్యే సునీతకు ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లా డుతూ కార్యకర్తల గురించి వారి కుటుం బసభ్యుల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. అం దుకే కేవలం వంద రూపాయల సభ్య త్వంతో 5లక్షల వరకు బీమా అందిస్తోందన్నారు. ఎవరైనా దురదృ ష్టవశాత్తు చనిపోతే వారి పిల్లల చదువులు కూడా పార్టీ చూసుకునే విధంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. మరో వైపు ఎన్టీఆర్ వైద్య సేవలు అందక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం అందించినట్టు చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్న నారా లోకేష్ కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు లక్ష్యం

స్త్రీ విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం - మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - పెనుకొండలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం 4000 మంది మహిళలకు పసుపు కుంకుమలు చీరలు పంపిణీ

ఎస్ ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన స్టేజ్ ను ప్రారంభిస్తున్న మంత్రి

మహిళలకు పసుపు కుంకుమ సీరియల్ అందజేస్తున్న దృశ్యం

పెనుకొండ మార్చి 9 ప్రభాతవార్త

మహిళల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని , వారి అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక స్వాతంత్రం తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సగ భాగం హక్కు అన్న ఎన్టీఆర్ కల్పిస్తే, విద్యా,ఉద్యోగాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం చంద్రబా బుద న్నారు.డ్వాక్రా సంఘాలను స్థాపించి వంటింటికే పరిమితమైన మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచి, ఆర్థిక స్వాతంత్ర్య తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబు దేనన్నారు. రాజకీయాల్లో కూడా మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్న ఘనత కూడా ఆయనదేనన్నారు.దీపం 1, దీపం 2 పథకాల రూపకల్పన చేశారన్నారు. స్త్రీ విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. తల్లికి వందన పథకం ద్వారా ఇంటిలో ఎందరు బిడ్డలు ఉంటే, అందరికీ రూ.15 వేలు చొప్పున అందజేస్తు న్నామన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో మహిళలను అన్ని విధాలా అవమా నాల పాల య్యారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, సీఎం చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. జిల్లాలో పెనుకొండలో అత్యధికంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఆసక్తి కలిగిన వారు ముందుకొస్తే, వారి చేత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులు తయారు చేసేలా శిక్షణ అందజేసి,రుణాలిచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామన్నారు. భారీగా తరలొచ్చిన మహిళలు పెనుకొండలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు నియోజక వర్గ వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున తరలొచ్చారు.వచ్చిన వారందరికీ మంత్రి సవిత చీర, గాజులతో కలిపి పసుపు కుంకుమ అంద జేశారు. అంతకుముందు తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను మంత్రి సవిత ప్రారంభించారు. అక్కడి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి తరలొచ్చారు. డ్వాక్రా సంఘాల సభ్యుల తో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ,డిఆర్డిఏ పిడి నరసయ్య, మెప్మా పీడీ నాగరాజు, ఐసిడిఎస్ పిడి ప్రమీల, డిఎం అండ్ హెచ్ ఓ ఫైరోజ్ బేగం,జిల్లా పంచాయతీ అధికారి సమత, పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్, పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ వెంకటేశులు, ఈ కార్యక్రమంలో గ్రూప్ 1 ద్వారా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ కు ఎంపికైన గోరంట్ల కు చెందిన జీవనజ్యోతి నీ మంత్రి సవిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విద్యాధరిణి,డిఆర్డిఏ వెలుగు ఏపీ పద్మావతి, ఏపీఎం రవిచంద్రరాజు, మెప్మా సి ఓ సాధికా బాను,ఐదు మండలాల టిడిపి కన్వీనర్లు,పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మాజీ సర్పంచ్ చంద్ర కాంతమ్మ, జనసేన శ్రీదేవి, బిజెపి మమత, టిడిపి మహిళా నాయకులు అనసూయమ్మ, సుజాతమ్మ, బేబీ, వెంకటలక్ష్మి,మెప్మా ఆర్పీలు, యానిమేటర్లు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్ మార్చి 09 ప్రభాతవార్త

గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేయడానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హుమన్ పపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ ను జిల్లాలోని 51 పిహెచ్సిలు, 25 యుపిహెచ్సిలు, 6 పిపి యూనిట్ల పరిధిలో వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 16,449 మంది 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల బాలికలను వ్యాక్సినేషన్ కోసం గుర్తించడం జరగగా, జిల్లాకు 0.5 ఎంఎల్ దోసులు 9 వేలు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ హెచ్.పి.వి టీకా వేసేలా చూడాలన్నారు.

డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు వారి పరిధిలో జరిగే వివో సమావేశాల్లో టీకాపై అవగాహన కల్పించాలని, వ్యాక్సిన్ కు సంబ ంధించి పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించేలా చూడాలని, ఈ విష యమై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. హెచ్.పి.వి టీకా ఒక డోస్ 3,987 రూపాయలు కాగా, దానిని ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రతి ఏడాది 1,20,000 మందికి హెచ్.పి.వి వస్తోందని, ఇందులో 70 వేల నుంచి 80 వేల మంది చనిపో తున్నారన్నారు. సర్వైకల్ క్యాన్సర్కు ఒక లక్ష పాపు లేషన్ లో 42.82 శాతం మరణాలు జరుగు తున్నా యన్నారు. 14 ఏళ్ల పైబడి 15 ఏళ్లలోపు ఉన్న ప్రతి ఒక్క బాలికలు ఈ టీకా వేసుకొనేలా చూడాలన్నారు. వచ్చే బుధవారం 11వ తేదీన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదలవుతుందని, 3 నెలలపాటు ఈ కార్యక్ర మంలో జరుగుతుందని, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామ కృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, పద్మావతి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికా ర్జునరెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఐఓ శశిభూషణ్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

'రిటైర్డ్', చనిపోయిన కుటుంబాలను ఆదుకోండి

-కార్మికుల సమస్యలను మానవత్వంతో పరిష్కరించండి -ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌బాబు

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వినతి చేస్తున్న ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు

అనంతపురం మార్చి 09 ప్రభాతవార్త

విధుల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, దశాబ్దాలుగా విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయినవారికి అంద జేయాల్సిన బెనిఫిట్స్ ను అధికారులు మానవత్వంతో స్పందించి పరిష్కరించాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అజయ్ బాబు అధికా రులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, నగరపాలక సంస్థ కమిషనర్‌లకు వేర్వేరుగా పలు డిమాండ్లతో కూడిన వినతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేసిన కార్మికులకు 8 ఏళ్లుగా దాదాపు 20 మంది కార్మికులకు న్యాయపరంగా అందాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకర మన్నారు. అలాగే విధులు నిర్వర్తిస్తూ అనా రోగ్యంతో మృతి చెందిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యో గ అవకాశం మానవతాదృక్పథంతో కలి ంచి వారి కుటుంబాలను ఆదుకో వాల్సిన అవసరం వుందనానరు. కార్మిక చట్ట ప్రకారం పేమెంట్ ఆఫ్ గ్రాడ్యుటీ యాక్టు -1972 ప్రకారం ఇవ్వా ల్సిన గ్రాడ్యుటీ, ఈపిఎఫ్ బెనిఫిట్స్ 2వేల నుంచి 2010 సంవత్సర కాల వ్యవధిలోనివి ఇప్పటికీ అందక కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారన్నారు. పై సమస్యలపై 20 మంది కార్మికులు కమిషనర్ జస్వం తరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు వినతిచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.ఆర్. సురేష్, ట్రెజరర్ ఓబులేసు, నాయకులు వెంకటనరసయ్య, శశిభూషణ్, లక్ష్మణ్, ఈశ్వరయ్య, గోపాల్ తదితరులు పాల్గొ న్నారు.

మీ భూమికి మీరే హక్కుదారులు ప్రభుత్వాల పెత్తనం ఉండదు

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

రైతుకు పట్టాదారు పాసుబుక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం మార్చి 9 ప్రభాతవార్త

ప్రతి రైతుకు తన సొంత పొలంపై సర్వ హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. అందులో భూ యజమాని ఫోటో, ప్రభుత్వ రాజముద్ర మినహా ఇంకెవరి ఫోటోలు ముద్రించనందున తమ భూములు ఇంకెవరో స్వాధీనం చేసుకుంటారన్న అభద్రతా భావం అవసరంలేదని స్పష్టం చేశారు. రాయదుర్గం మండలం బాగినాయకనహళ్లి లో సోమవారం నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో రైతులకు ఆయన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మీ భూమికి మీరే హక్కు దారులు ఇందులో ప్రభుత్వాల పెత్తనం ఉండదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాజముద్రతో కూడుకున్న వివాద రహితమైన పాస్ పుస్తకాలను ప్రతి రైతుకు అందించడం జరుగుతోందన్నారు. అందులో ఉన్న హాలో గ్రామ్ సాయంతో మీ సెల్ ఫోన్ లో ఎప్పుడైనా మీ భూమి వివరాలు సులువుగా తెలుసుకోవడం వీలవు తుందన్నారు. మీకు మీరుగా మీ భూమి అమ్మితే మినహా... అందులో ఇతరులు ఎలాంటి చేర్పులు, మార్పులు చేయటానికి కుదరదన్నారు. ఏళ్ల తరబడి మన అనుభవంలో ఉంటూ మన పెద్దలు సాగుచేసిన భూముల కూడా కొన్ని ప్రాంతాల్లో సంబంధం లేని వ్యక్తుల పేర్లతో ఉంటున్నాయన్నారు. అలాంటప్పుడు ఆ భూమి మాదేనని రికార్డుల ప్రకారం నిరూపించుకునే అవకాశం లభించదన్నారు. ఇలాంటి సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కార మార్గం నేడు కూటమి ప్రభుత్వం మీకు అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదార్ పుస్తకాలేనని తెలియజేశారు. ఆ భూమిపై మీకు సర్వహక్కులు, అధికారాలు ఉన్నాయని తెలియజేయడానికి ఈ పుస్తకం ఓ బలమైన ఆయుధం లాంటిది. ప్రభుత్వం ఇచ్చే పంట నష్ట పరిహారం లభించాలన్న, సబ్సిడీ విత్తనాలు కావాలన్నా, లేదా బ్యాంకుల నుండి రుణాలు పొందాలన్న ఈ పాసు పుస్తకం ఏకైక ఆధార మన్నారు. జాయింట్ ఎల్పీ నెంబర్లు ఉన్న రైతులు వాటిని సరిచేయించుకుని మీ భూమి సర్వే నెంబర్, విస్తీర్ణం, సరి హద్దు తదితర వివరాలు పూర్తి స్థాయిలో పట్టాదారు పాసు పుస్త కంలో ఉండేలా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఆయా సీజన్ల లో రైతులు సాగు చేసే పంట, విస్తీ ర్ణం తప్పక సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో తప్పక నమోదు చేయించుకోవాలని సూచించా రు. తద్వారా ఏదైనా విపత్కర పరిస్థితుల్లో పంట నష్టం వాటిలితే రైతులకు ప్రభుత్వం ద్వారా లేదా బీమా కంపెనీల ద్వారా ఆర్థిక సహాయం పొందే హక్కు లభిస్తుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం రైతు పేరు మీదనే ఉన్నప్పటికీ పంట నమోదు వివరాలు రైతు సేవా కేంద్రాల ద్వారా తెలియజేయకపోతే నష్టం వాటిల్లినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహా యం అందదని ఎమ్మెల్యే కాలవ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, కాటా వెంకటేశులు, సర్పంచ్ రాజశేఖ ర్ రెడ్డి, తిమ్మారెడ్డి, సోము, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఎక్కడ తాగునీటి సమస్య రానివ్వదు

అభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయండి. 4పంచాయతీల అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం.

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లో ఎక్కడా తాగునీటి సమస్య రానివ్వద్దని అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ తో పాటు నాలుగు పంచాయతీల సెక్రటరీలు హిదాయతుల్లా, సురేష్, శ్రీధర్, రాఘవలతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఆయా పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఎన్ని పనులు ఉన్నాయి.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అంశాల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీల సమస్య ఎక్కడ ఉంది..తక్షణం చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య ఎక్కడా రానివ్వకుండా చూసుకోవాల న్నారు ముందస్తుగానే ఇందుకు సంబ ంధించిన ప్రణాళికలు ఉండాలని సూచి ంచారు. ఎక్కడైనా సమస్య తలెత్తే అవకాశం ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. మరోవైపు ఇంటింటా చెత్త సేకరణ కూడా ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయాలన్నారు. అనంతపురం పరిసర ప్రాం తాల్లోని కాలనీలన్నీ పరి శుభ్రంగా ఉండాలని ఎక్కడా ఫిర్యాదులు రాకూడదన్నారు. మరోవైపు పన్నుల వసూ ళ్లపై కూడా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూ టీ ఎంపీడీవో శ్రీధర్ రావు పం చాయతీ అభివృద్ధి అధికారులు హిదయాతుల్లా, రాఘ వేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పై బాలయ్యదే తుది నిర్ణయం

మూడోసారి జరిగిన ప్రజాభిప్రాయ సదస్సు

ప్రసంగిస్తున్న డాక్టర్ సురేంద్ర

అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న మాజీ కౌన్సిలర్

హిందూపురం మార్చి 9 ప్రభాతవార్త

స్థానిక మేళాపురం తెలుగు తల్లి సర్కిల్ నుంచి ముదిరెడ్డిపల్లి మీదుగా నేషనల్ హైవే వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన క్రమంలో మరో మారు ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు స్థానిక మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు హాజరయ్యారు. ప్రస్తుతం తలపెట్టిన రోడ్డు విస్తరణ 40 అడుగులు మాత్రమే చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకంటే పెద్దగా రోడ్డు వేయాలంటే దండురోడ్డును వెడల్పు చేయాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ నంజప్ప మాట్లాడుతూ మేళాపురం, ముదిరెడ్డిపల్లి దశాబ్దాలుగా టిడిపికి కంచుకోట అని అభివృద్ధి పేరిట అన్యాయం చేయరాదని అన్నారు. సదస్సులో మాట్లాడిన నివాసితులందరూ 40 కంటే ఎక్కువ విస్తరించరాదని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ విస్తరణలో కోల్పోయే నిర్మాణాలకు నగదు పరిహారం ఇచ్చాకనే తొలగింపు ఉంటుం దని భూమి విలువకి బాండ్లు ఇస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు అభివృద్ధిలో సహకరించేందుకు ముం దుకు రావాలని కోరారు. ఈ అంశంపై తుది నిర్ణయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఎవరికి అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. ప్రజలు సూచించిన విధంగా దండురోడ్డును విస్తరించే ప్రతిపాద నను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో స్థానికులు ప్రభాకర్, నారాయణ స్వామి, డిసి రఘునాథ్, పామిశెట్టి స్వస్తిక్, టిటికే కలీం, నాగేంద్ర, వెంకటేశప్ప తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా విధులు నిర్వహించాలి

- బ్రహ్మరథోత్సవ వేడుకల బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించిన.. జిల్లాఎస్పీ సతీష్‌కుమార్

రథోత్సవ భద్రత ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న జిల్లాఎస్పీ సతీష్‌కుమార్

హాజరైన పోలీసు అధికారులు

కదిరి, మార్చి 9 ప్రభాతవార్త

.ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలు మంగళవారం జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రశాంతంగా జరిగే విధంగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ పోలీసు అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. సోమ వారం రాత్రిజిల్లా ఎస్పీ స్థానిక డిఎస్పీ, సిఐలతో కలిసి రథోత్సవ మార్గం ప్రధాన కూడళ్లు, పార్కింగ్‌ప్రదేశాలు, వేడుకలు నిర్వహించే ప్రాంతా లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ వేడుకలు తిలకించేందుకు ఆంధ్ర తోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రత ఏర్పాట్లపై పట్టణంలోని ఏఎస్‌పి ఫంక్షన్ హాల్‌లో పోలీసు అధికారులు సిఐలు ,సిబ్బందితో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భక్తులు అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. రథోత్సవం జరిగే ప్రధాన మార్గాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేయడం తోపాటు అను మాన స్పద వ్యక్తులపై నిరంతరం డ్రోన్ల ద్వారాప్రత్యేకనిఘా ఉంచాల న్నారు. భక్తుల సౌకర్యార్థం వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటుట్రాఫిక్ అంతరా యం ఏర్పడకుండా పార్కింగ్‌ప్రదేశాల్లో క్రమ పద్ధతిలో వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించ డంతోపా టు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది, అంబులెన్స్ సదుపా యాలు సిద్ధంగా ఉంచాలన్నారు. రథోత్సవ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు చేయనందున వాహన దారులు పోలీసుల సూచన లుపాటి స్తూ సహకరి ంచాలని జిల్లా ఎస్పీ కోరారు. అలాగే ఎటువంటి అనుమానా స్పద వ్యక్తులు, వస్తువుల నుగమనించినట్లు అయితే వెంటనే పోలీసు లకు సమాచారం అందిం చాలన్నారు. భక్తులు ప్రశాంతంగా భక్తి శ్రద్దలతో రథోత్సవంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకునేలా అన్ని విభాగాల సమన్వయంతో పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లాఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరి ంచి బ్రహ్మరథోత్సవాన్ని విజయ వంతం చేయాలన్నారు. కార్యక్ర మంలో డిఎస్పీ శివనారాయణస్వామి, సిఐలు నారాయణరెడ్డి, నాగేంద్ర, నిరంజ న్‌రెడ్డి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - రంజాన్ తోఫా పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తదితరులు

అనంతపురం మార్చి09 ప్రభాతవార్త

మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నందని సద్వినియోగం చేసుకని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. రంజాన్ మాస పర్వదినాలను పురస్కరించుకుని సోమవారం 40వ డివిజన్‌లో మైనార్టీ నాయకుడు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై తోఫాను పేద ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మేయర్ వున్నా ఒక్క మసీదుకు సాయంచేయలేదని, అలాగే గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల పథకాలను ఎత్తివేసిన ద్రోహి అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీలకు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, అర్బన్ నియోజకవర్గంలోని 120 మసీదు ఖబరస్థాన్‌ల కోసం రూ.65లక్షలు, విద్యుత్ మరమ్మతుల కోసం రూ17లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ నలబోలు మధు రాయల్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు.

(మొదటి పేజీ తరువాయి) అమ్మగా, అక్కగా, అత్తగా, చెల్లిగా, భార్యగా, అమ్మమ్మగా, నానమ్మగా ఇంకా అనేక బంధాలతో మనతో నిలిచి, మనల్ని గెలిపించేది మహిళ. మహిళలకు సమాన హక్కులు కల్పించడం, వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం, మహిళామూర్తులను సామాజికంగా, ఆర్థికంగా సాధికారత సాధించే దిశగా ప్రోత్సహిస్తున్న, ప్రోత్సహించిన ఘనత తెలుగుదేశంపార్టీ సొంతం అని గర్వంగా చెబుతున్నాను. మహిళా సంక్షేమానికి ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ పెద్దపీట ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు సమాజంలో తగినంత గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వర్యులు, తెలుగు రాజకీయాల్లోనే కాదు దేశరాజకీయాల్లో సంచలనం సృష్టించిన స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చి, మహిలను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ సొంతం ఆ వారసత్వాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబు, మన యువనాయకులు నారా లోకేష్ కొనసాగిస్తున్నారు. మన రాష్ట్రంలో మహిళలకు తెలుగుదేశంపార్టీ నుండి అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి చంద్ర బాబు యువ మంత్రి నారా లోకేష్ అందించిన సంక్షేమ వివరాలను ఒక్కసారి గుర్తుచేసుకోవాల్సి న అవసరం ఉంది. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్, సీడీపీఓ, ఐసీడీఎస్ సిబ్బంది, డీఎంహెచ్ఓ, ఆరో గ్యశాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.